భారతదేశంలో రాష్ట్రాల పరిణామం

1. రాజ్యాంగంలో మనదేశం పేరును ఎలా పేర్కొన్నారు?

జ. India that is Bharat

2. రాజ్యాంగం మొదటి అధికరణంలో మనదేశ ప్రభుత్వ వ్యవస్థను ఎలా పేర్కొన్నారు?

జ. యూనియన్ ఆఫ్ స్టేట్స్

3. రాజ్యాంగం మొదటి అధికరణం ప్రకారం మనదేశంలో ఏయే భాగాలుంటాయి?

జ. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, భవిష్యత్తులో మనదేశంలో చేరే భూభాగాలు ఉంటాయి.

4. రాజ్యాంగంలో రెండో అధికరణం దేన్ని సూచిస్తుంది?

జ. దేశంలో కొత్త ప్రాంతాలను చేర్చుకోవడం, కొత్త రాష్ట్రాల ఏర్పాటు.

5. మన దేశంలో కొత్త రాష్ట్రాల ఏర్పాటు విధానాన్ని ఏ అధికరణం వివరిస్తుంది?

జ. మూడో అధికరణం

6. కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు సంబంధించి సర్వాధికారాలు ఎవరికి ఉంటాయి?

జ. పార్లమెంటుకు.

7. రాష్ట్రాలకు సంబంధించిన మార్పులు – చేర్పులకు అనుగుణంగా మొదటి, నాలుగో షెడ్యూళ్లను సవరించాలని ఏ అధికరణం సూచిస్తుంది?

జ. నాలుగో అధికరణం

8. స్వదేశీ సంస్థానాలను మనదేశంలో విలీనం చేయడంలో సర్దార్ పటేల్‌కు సహకరించినది ఎవరు?

జ. V.P.మీనన్

9. స్వాతంత్ర్యం పొందే నాటికి ఇండియన్ యూనియన్‌లో చేరని రాజ్యాలు?

జ. జునాగఢ్ (గుజరాత్‌లో ఉన్నది), కాశ్మీర్, హైదరాబాద్ సంస్థానాలు.

10. ప్లెబిసైట్ ద్వారా మనదేశంలో విలీనమైన సంస్థానం

జ. జునాగఢ్, ఫిబ్రవరి 1948లో మనదేశంలో విలీనమైంది.

11. ఆ సమయంలో జునాగఢ్‌కు దివాన్‌గా ఎవరు ఉన్నారు?

జ. షానవాజ్ భుట్టో (పాక్ మాజీ ప్రధానులు జుల్ఫికర్ ఆలీ భుట్టో తండ్రి, బెనజీర్ భుట్టో తాత).

12. పాక్ దాడిలో కాశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేస్తున్నట్లు ప్రకటించిన రాజు?

జ. హరిసింగ్

13. హైదరాబాద్ సంస్థానం విలీనానికై భారత ప్రభుత్వం చేసిన సైనిక చర్య పేరు?

జ. ఆపరేషన్ పోలో

14. ఆపరేషన్ పోలో ఎవరి ఆధ్వర్యంలో జరిగింది?

జ. జనరల్ జయంత్‌నాథ్ చౌదరి

15. హైదరాబాద్‌పై సైనిక చర్య ఎప్పుడు ప్రారంభమై, ఎప్పుడు ముగిసింది?

జ. సెప్టెంబర్ 13, 1947 నుంచి సెప్టెంబర్ 17, 1947 వరకు

16. ఇండియన్ బిస్మార్క్ అని ఎవరిని అంటారు?

జ. సర్దార్ వల్లభభాయి పటేల్.

17. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కమిషన్‌ను ఎవరి అధ్యక్షతన ఏర్పాటు చేశారు? అందులోని సభ్యులు?

జ. జస్టిస్ S.K.దార్ (అధ్యక్షుడు), పన్నాలాల్, జగత్ నారాయణ్‌లాల్.

18. దార్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేసారు?

జ. జూన్ 17, 1948

19. దార్ కమిషన్ తన నివేదికను ఎప్పుడు సమర్పించింది?

జ. డిసెంబర్ 10, 1948

20. దార్ కమిషన్ సిఫారసుల్లో ముఖ్యమైంది ఏమిటి?

జ. కొత్త రాష్ట్రాల ఏర్పాటు అవసరం లేదు.

21. దార్ కమిషన్ నివేదికతో ఆంధ్రుల్లో కలిగిన అలజడిని శాంతింపజేసే దిశగా ఏర్పాటైన కమిటీ?

జ. JVP కమిటీ (జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభ భాయి పటేల్, పట్టాభి సీతారామయ్య)

22. JVP కమిటీ ఆంధ్ర రాష్ట్రాన్ని ఏ షరతుపై ఏర్పాటు చేస్తామని ప్రకటించింది?

జ. మద్రాసు నగరాన్ని వదులుకునే షరతుపై

23. ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకై 1951, ఆగస్టు 15 నుంచి 35 రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన ఆంధ్రుడు ఎవరు?

జ. స్వామి సీతారాం (గొల్లపూడి సీతారామశాస్త్రి)

24. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని స్వామి సీతారాంను ఒప్పించి నిరాహార దీక్ష విరమింప చేసినది ఎవరు?

జ. ఆచార్య వినోబా భావే.

25. ఆంధ్ర రాష్ట్ర సాధనకు పొట్టిశ్రీరాములు నిరాహార దీక్షను ఎప్పుడు ప్రారంభించారు?

జ. 19, అక్టోబర్ 1952

26. పొట్టిశ్రీరాములు నిరాహార దీక్షను ఎక్కడ చేశారు?

జ. మద్రాసులో మహర్షి బులుసు సాంబమూర్తి గృహంలో

27. పొట్టిశ్రీరాములు ఎప్పుడు మరణించారు?

జ. 15, డిసెంబర్ 1952

28. తెలుగు జిల్లాలతో ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని నెహ్రూ ఎప్పుడు ప్రకటించారు?

జ. 19, డిసెంబర్ 1952

29. ఆంధ్ర రాష్ట్రం ఎప్పుడు ఏర్పాటైంది?

జ. 1, అక్టోబర్ 1953

30. ఆంధ్ర రాష్ట్ర రాజధాని ఏది?

జ. కర్నూలు

31. ఆంధ్ర రాష్ట్ర హైకోర్టును ఎక్కడ ప్రారంభించారు?

జ. గుంటూరులో.

32. రాష్ట్రాల పునర్విభజన కమిషన్‌ను ఎప్పుడు నియమించారు?

జ. 22, డిసెంబర్ 1953

33. రాష్ట్రాల పునర్విభజన సంఘం సభ్యులు ఎవరు?

జ. సయ్యద్ ఫజల్ అలీ (అధ్యక్షుడు), K.M. పణిక్కర్, H.N. కుంజ్రూ.

34. 1956లో రాష్ట్రాల పునర్విభజన అనంతరం మనదేశంలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల సంఖ్య.

జ. 14 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాలు.

35. గుజరాత్ రాష్ట్రం ఎప్పుడు ఏర్పడింది?

జ. 1960 లో

36. పంజాబ్ నుంచి హర్యానాను ఎప్పుడు విభజించి రాష్ట్రంగా ప్రకటించారు?

జ. 1966 లో

37. 1950ల్లో నాగా వేర్పాటు ఉద్యమం ఎవరి నేతృత్వంలో ప్రారంభమైంది?

జ. A.Z. ఫిజో

38. నాగాలాండ్‌ను రాష్ట్రంగా ఎప్పుడు ఏర్పాటు చేశారు?

జ. 1963 లో

39. 'ఒక రాష్ట్రంలో మరో రాష్ట్రం'గా ఏర్పాటు చేసిన రాష్ట్రం?

జ. మేఘాలయ (అస్సాంలో భాగంగా)

40. మేఘాలయను రాష్ట్రంగా ఎప్పుడు ఏర్పాటు చేశారు?

జ. 1972 లో

41. హిమాచల ప్రదేశ్‌ను రాష్ట్రంగా ఎప్పుడు ఏర్పాటు చేశారు?

జ. 1971 లో

42. మిజో నేషనల్ ఫ్రంట్ (MNF) వ్యవస్థాపకుడు ఎవరు?

జ. లాల్‌డెంగా.

43. మిజోరాం రాష్ట్రంగా ఎప్పుడు అవతరించింది?

జ. 1987లో

44. అరుణాచల ప్రదేశ్ రాష్ట్రంగా ఎప్పుడు అవతరించింది?

జ. 1987 లో

45. స్వాతంత్య్రం పొందే నాటికి సిక్కిం ఎవరి వంశ పాలనలో ఉండేది?

జ. చోగ్యాల్ వంశ పాలన

46. భారత దేశ 'రక్షిత రాష్ట్రం'గా ఏ రాష్ట్రం ఉండేది?

జ. సిక్కిం

47. 1947లో 35వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏ రాష్ట్రానికి అసోసియేట్ రాష్ట్ర హోదా కల్పించి, రాజ్యాంగంలో 2 – A అధికరణం, 10వ షెడ్యూల్ చేర్చారు? (అనంతరం అధికరణం 2 – A, 10 షెడ్యూల్‌ను రద్దు చేశారు)

జ. సిక్కిం

48. భారతదేశంలో సంపూర్ణ రాష్ట్రంగా సిక్కిం ఎప్పుడు చేరింది?

జ. 1975లో 36వ రాజ్యాంగ సవరణ ద్వారా

49. గోవా, డామన్ డయ్యూ, దాద్రానగర్ హవేలీలను పోర్చుగీసుల నుంచి ఆక్రమించుకొని ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్రపాలిత ప్రాంతాలుగా ప్రకటించారు?

జ. 12వ రాజ్యాంగ సవరణ.

50. గోవా రాష్ట్రంగా ఎప్పుడు ఏర్పాటైంది?

జ. 1987 లో

51. జార్ఖండ్ పార్టీ వ్యవస్థాపకుడు ఎవరు?

జ. జైపాల్ సింగ్

52. జార్ఖండ్ రాష్ట్రంగా ఎప్పుడు ఏర్పాటైంది?

జ. 15, నవంబర్ 2000

53. ఉత్తరాంచల్ రాష్ట్రంగా ఎప్పుడు ఏర్పాటైంది?

జ. 9, నవంబర్ 2000

54. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంగా ఎప్పుడు ఏర్పాటైంది?

జ. 1, నవంబర్ 2000

55. ప్రస్తుతం 10వ షెడ్యూల్ దేనికి సంబంధించినది?

జ. పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం

పేర్లు మారిన కొన్ని రాష్ట్రాలు

రాష్ట్రం	మారిన పేరు	సంవత్సరం
యునైటెడ్ ప్రావిన్సెస్	ఉత్తరప్రదేశ్	1950
బొంబాయి	మహారాష్ట్ర	1960
మద్రాసు	తమిళనాడు	1968
మైసూరు	కర్నాటక	1973
ఉత్తరాఖండ్	ఉత్తరాంచల్	2006
పాండిచ్చేరి	పుదుచ్చేరి	2006
అస్సాం	అసోం	2007
ఒరిస్సా	ఒడిషా	2010
పశ్చిమ బెంగాల్ (వెస్ట్)	పశ్చిమబంగ	ప్రతిపాదించారు.